## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 జనవరి 29, 2015

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆయనను స్మరించుకున్నారు. అహింస, సత్యాగ్రహ మార్గాలను జీవన విధానంగా మార్చుకుని, వాటినే సిద్ధాంతంగా స్థిరపరిచిన మహోన్నత వ్యక్తి గాంధీ అని కేసిఆర్ అన్నారు. మత సామరస్య, పరమత సహనం కోసం తపించి, చివరికి ప్రాణత్యాగం కూడా చేసిన గాంధీ ఎప్పటికీ చిరస్మరణీయుడని ముఖ్యమంత్రి అన్నారు.

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు బాపూ ఘాట్ సందర్శిస్తారు.

---

సిపిఆర్ఓ టు సిఎం